# 17న అక్కినేని అంతర్జాతీయ పురస్కారాల ప్రదానం



వివరాలు వెల్లడిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

సోమాజిగూడ, (టీమీడియా) : అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సంస్థ వివిధ రంగాల్లో పేరు గాంచిన ప్రముఖులకు అంతర్జాతీయ పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు ఆ సంస్థ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు డా.తోటకూర రవి ప్రసాద్, రవి కొండబోలు తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు. పద్మభూషణ్ డా.కేవి. వర ప్రసాదరెడ్డి (శాస్త్ర సాంకేతిక రంగం), జస్టిస్ ఎస్. పర్వతరావు (చట్టం, న్యాయం రంగం), ఐఏఎస్ అధికారి పి.సంపత్ కుమార్ (పౌరసేవలు), ఎంఎన్ రాజు (విద్యా రంగం), దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు (సినిమా), డా. వంశీ రామరాజు (సామాజిక సేవ), గుమ్మడి గోపాల కృష్ణ (రంగస్థలం), డా.గోపీచంద్ మన్నం (వైద్యరంగం), జ్యోతి సురేఖ వెన్నం(క్రీడారంగం) లను అక్కినేని అంతర్జాతీయ పురస్కారాలకు ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారని వారు తెలిపారు. అక్కినేని నాగేశ్వరరావు స్వస్థలమైన గుడివాడలో 17న ఈ కార్యక్రమం జరగనున్నట్లు పేర్కొన్నారు